ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72128
Regd. No. B/SD-6
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 24ఓ సెం. మీ గరకు సెం. మీ. రు 4.40
కంట్రాక్టు 250 సెం. మీ 12 నెలలకు 2.30
కంపెనీ మెమరాండం, రోర్డు నోటీసులు 5.50
కంపెనీ అర్థశోషణ్యాసాలు సెం. మీ. 4.40
ప్యానల్స్, క్యాబినెట్ 88.00
కంట్రాక్టు 120 ప్యానల్స 12 నెలలకు 87.50
(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు, అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	ఎమౌంటు ద్వారా
ఒక నెలకు	5-40	6-00	6-80
మూడు నెలలకు	15-20	16-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
59, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆంధ్ర)

సంపుటి : 14 సంచిక 313 • సికింద్రాబాద్ 20—8—1974 మంగళవారం • 4 పేజీలు : 18 పైసలు

హైదరాబాద్ విశ్వవిద్యాలయ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

కేంద్ర విశ్వవిద్యాలయ 'వంశవృక్షం'

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి టి ఐ)

హైదరాబాద్ యూనివర్సిటీ బిల్లులో వంశవృక్షం ఉన్నదని ఎన్. ఎస్. పి సభ్యుడు శ్రీరాజ్ నారాయణ్ నేడు రాజ్యసభలో అన్నారు

బిల్లు హిందీపతిని రదువుతూ కులాధ్యక్ష, కులాధిపతి కులపతి, పతికులపతి వంటి పదవులు అలంకార పాయమైనవని ఆయన అన్నారు.

రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లను యూనివర్సిటీల నిర్వహణా బాధ్యతలతో క్రుంగదీయడంపల అసమ్మతి తెలిపే సవరణను ప్రతిపాదిస్తూ, ఈ బిల్లు క్రింద నియమింపబడనున్న 'పదుల' సంఖ్యలెక్క పెరుగుతూ నేతాలం గడిచిపోతున్నదని ఆయన అన్నారు.

దేశంలో అందరూ రాధాకృష్ణన్‌లు, జాకీర్ హుస్సేన్‌లే ఉండలేరని, పదవీ విరమణ చేసిన ఐ. ఎ ఎస్ అధికారులను గవర్నర్లుగా నియమిస్తున్నారని వారు యూనివర్సిటీల ఛాన్సలర్లుగా నియమింపబడటంపట్ల తాను అసమ్మతి ప్రకటిస్తున్నాన వి శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

కౌన్సిలు సమావేశాలు నిరవధికంగా వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

రాష్ట్రశాసన పరిషత్ సమావేశాలను నేడు నిరవధికంగా వాయిదా వేశారు.

జూన్ 30వ తేదీన ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలలో విధానపరిషత్ 89 రోజుల సమావేశ మైనది. ఇరవై అధికార బిల్లులను ఆమోదించారు

మొత్తం 90 మంది సభ్యులుకల విధాన పరిషత్తులో పాల్గొనినవారు కొందరిదంగా ఉన్నవి. కాం: గెస్. 67, జనతా-ఘ-6, భారతకమ్యూనిస్టుపార్టీ: 4 స్వతంత్ర పార్టీ 1, నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్: 2, నేషనల్ డెమొక్రాట్స్: 2, ఇండిపెండెంట్ సభ్యులు: 8

స్థానిక విద్యార్థులకు అవకాశాలు ఉండవనే భయానికి ఆస్కారంలేదని మంత్రి హామీ

న్యూఢిల్లీ ఆగస్టు 19 (పి టి. ఐ) ఆరుసూత్రాల పథకం క్రింద ఆంధ్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను త్రికరణ శుద్ధిగా ప్రభుత్వం అమలు జరుపుతుందని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ హామీ ఇచ్చిన అనంతరం పార్లమెంట్ నేడు హైదరాబాద్ విశ్వవిద్యాలయ బిల్లును ఆమోదించింది.

లోక్‌సభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

ప్రొఫెసర్ నూరుల్ హసన్, బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ విశ్వవిద్యాలయ పాలింగ్ బోర్డులో ప్రముఖులన వారు ఉంటారనీ రాష్ట్రంలో విద్యాసౌకర్యాలను అభివృద్ధిపరచవలసిన అవసరాన్ని బోర్డు దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుందనీ అన్నారు

కేంద్ర విద్యాలయంలో స్థానికులకు అవకాశాలు తక్కువగా ఉండవచ్చునని కొందరు వ్యక్తపరచిన సందేహాలకు ఆస్కారం ఉండదని మంత్రి హామీఇచ్చారు స్థానికుల అవసరాలను ప్లానింగ్‌బోర్డు దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుంది గనుక. విశ్వవిద్యాలయ విద్యార్థులలో అత్యధిక సంఖ్యాకులు రాష్ట్రంలోని వారే ఉంటారని ఆయన అభిప్రాయం వ్యక్తపరిచారు

పానింగ్ బోర్డు, విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎటువంటి ప్రతిపాదనల్ని రూపొందించినప్పటికీ వాటిని పార్లమెంట్ దృష్టికి తీసుకొనిరాగలమని ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు సభ్యులు వాటిని చర్చించే అవకాశం ఉంటుందన్నారు

కొత్త విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధ సంస్థల ఏర్పాటును గురించి ముఖ్యమంత్రితో మాట్లాడుతున్నామని విద్యామంత్రి చెప్పారు. బిల్లులో పేర్కొన్న మొత్తం కంటె ఎక్కువే కేంద్రవిశ్వవిద్యాలయానికి అవసరం కావచ్చునని ఆయన అన్నారు. ఈ మొత్తాన్ని కొంత కాలం క్రింద అదనపు వేసామని ఇప్పుడు ధరలు నిరంతరం పెరుగుతున్నందువల్ల ఈ అంచనాలు కూడా పెరగవచ్చునని ఆయన వివరించారు.

బోధనాభాష

విద్యార్థులలో అత్యధిక సంఖ్యాకులు కోరితే తెలుగును బోధనా భాషగా చేయడానికి ఎవరూ కాదనలేరని మంత్రి అన్నారు ఏమైనప్పటికీ ఈ సమస్య అంతరపాక్

(మిగతా 2వ పేజీలో)

ఉద్యమ విరమణకై జయప్రకాశ్‌కు జగ్జీవన్‌రామ్ విజ్ఞప్తి

పాట్నా, ఆగస్టు 19 (పి టి ఐ)

బీహారు ఉత్తర పాంతం ఎనిమిది జిల్లాల్లో నిరసనలు, దక్షిణ పాంతం తీవ్ర రూపుకు గురి అయిన దృష్ట్యా బీహారు అసెంబ్లీ రద్దుకు సాగిస్తున్న ఆందోళనను విరమించవలసిందిగా రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణను అభ్యర్థించారు

రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన బీహారు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, దేశభక్తులేనూ, త్యాగనిరతిలోనూ శ్రీ జయప్రకాశ్ ఎవరికీ తీసిపోరని ఆయన శ్లాఘించారు పక్షపాతి వైపరీత్యాలను ఎదుర్కొని, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంనుండి కాపాడవలసిందిగా శ్రీ జయప్రకాశ్‌ను కోరుతానని ఆయన అన్నారు

యజమాని ఎవరూలేని ఆస్తులపై ప్రభుత్వహక్కు

బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

యజమాని ఎవరో తెలియని ఆస్తులపై పభుత్వానికి హక్కు కల్పిస్తున్న బిలును విధానసభ ఆమోదించిన రూపంలో విధాన పరిషత్ నేడు ఆమోదించినది

సభానాయకుడు మద్యతరహా నీటి వనరులశాఖ మంత్రి శ్రీ పి కృష్ణమూర్తి నాయుడు బిల్లును పవేశపెట్టారు

యజమాని ఎవరో తెలియని ఆస్తుల స్వాధీనం, నిర్వహణ విషయంలో పభుత్వ చర్యకు సంబంధించి రాష్ట్రంలోని తెలంగాణా ఆంధ్రప్రదేశ్ పాంతాలకు ఒకే శాసనాన్ని వర్తింపచేయ్యడం ఈ బిలు ఆశయం

బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ జూపూడి యజ్ఞనారాయణ శ్రీ ఎల్ ఎస్. రాజు మాట్లాడారు. చర్చకు మంత్రి చెప్పిన సమాధానంలో పభుత్వం చిత్తశుద్ధితో ఈ బిల్లు తెచ్చినదనీ వ్యాయశాస్త్ర పరమైన కమిటీ సిఫారసుల ప్రకారం బిలును రూపొందించారని తెలియజేశారు.

భారత అరబ్ సమైక్యతాదినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో గత ఆదివారంనాడు జరిగిన బహిరంగ సభలో విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ ప్రసంగించిన దృశ్యం.

సికింద్రాబాద్ కుట్ర కేసులో అభియోగ పత్రం దాఖలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

"సికింద్రాబాద్ కుట్రకేసు"లో నేడు అభియోగ పత్రం దాఖలు చేశారు.

నాయుని విప్లవద్వారా ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర పన్నినట్లు నిందితులపై ఆరోపణ చేశారు ఈ కేసులో ఒక మహిళతో సహా ముగ్గురు నిందితులు అజ్ఞాతంగా నూరారు. రాష్ట్రంలోని పలు పాంతాలకు చెందిన 54మంది సాక్షులను ఉదహరించారు

అభియోగ పత్రంలో కమ్యూనిస్టు పార్టీలో చీలికను వక్రీకరించి ఉద్యమం పుట్టుకను గూర్చి పేర్కొన్నారు రాష్ట్రంలోని వక్రీకరణ నాయకుల ఆహ్వానంపై 1969లో చారు మజుందార్ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వరవరరావు పేల శాలాకాలో జరిగిన రహస్య సమావేశంలో యీ కుట్ర జరిగినదని ఆ మేరకే విప్లవ రచయితల సంఘాన్ని నెలకొల్పి కొందరు 'విరసం' పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేశారని అభియోగ పత్రంలో పేర్కొన్నారు.

నిందితులలో అధిక సంఖ్యాకులు ఖమ్మం వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన వారని కూడా పేర్కొన్నారు

కేసు ఆగస్టు 31 వ తేదీకి వాయిదా వేశారు.

పట్టణాలలో మంచినీటి సరఫరా పథకాల తయారీకి ప్రత్యేక బోర్డు

ప్రభుత్వ సంకల్పంపై విధాన పరిషత్తులో మంత్రి చల్లా సుబ్బారాయుడు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19

రాష్ట్రంలోని పట్టణ పాంతాలలో మంచినీటి సరవరా సౌకర్యం కల్పనకు పథకాలను రూపొందించే నిమిత్తం ఒక బోర్డును ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది

నేడు రాష్ట్ర విధానపరిషత్తులో మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ చల్లాసుబ్బారాయుడు పై విధంగా సభకు తెలిపారు

ఆంధ్రప్రదేశ్ పట్టణ పాంతాల అభివృద్ధి బిల్లుపై చర్చకు జవాబిస్తూ సమాధానంలో మంత్రి పై విధంగా తెలియజేశారు మంత్రి సమాధానం చెప్పిన తర్వాత బిల్లును సభవారు ఆమోదించారు ఈ బిల్లును విధాన సభ ఇదివరకే ఆమోదించినది.

ప్రభుత్వం పట్టణ పాంతాలకు అభివృద్ధి సంస్థలను నియమించటానికి ఈ బిల్లు అధికారం కల్పిస్తున్నది పట్టణ పాంతాలకు అభివృద్ధి సంస్థల ఏర్పాటు. పట్టణాలలో పౌరసౌకర్యాలను మెరుగుపరచడానికి విశేషంగా తోడ్పడకలదని మంత్రి చెప్పారు. ఈ బిలు ద్వారా మద్రాసు నగరాభివృద్ధి సంస్థ శాసనం వంటిదికాదు. ఒక్క నగరానికి మాత్రమే అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు ఆ శాసనం కింద అవకాశంఉండగా ఈ బిలు రాష్ట్రంలోని అన్ని పట్టణ పాంతాలకు అభివృద్ధిసంస్థల ఏర్పాటుకుఅవకాశం కల్పించడమనే విశిష్టతకలిగిఉందని మంత్రి వివరించారు

ఈ బిలు కింద ఏర్పాటయ్యే అభివృద్ధి సంస్థలు, పట్టణ పాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరుస్తాయి. అవసరాలనుబట్టి రెండు లేదా అంతకన్న ఎక్కువ మునిసిపాలిటీలకు పట్టణాభివృద్ధి సంస్థ ఒకటే ఉంటుంది విజయవాడ, గుంటూరు, తెనాలి ఈనాలుగు మునిసిపాలిటీలు ఒకే పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉంటాయని మంత్రి ఉదాహరణగా చెప్పారు

పట్టణ పాంతాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయ పరచడం, ఆర్థికంగా పౌర సౌకర్యాలు కల్పించడం విధానాన్ని సరమని చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పారు మంచినీటి సరవరా, డ్రైనేజి సౌకర్యాలను మెరుగుపరచాలని వక్తలు నొక్కి చెప్పారు

పట్టణ పాంతాలలో మురికివాడల నివాసులకు పాధాన్యం ఇవ్వాలని కొందరు సభ్యులు వాదించారు

శ్రీయుతులు పి వి చలపతిరావు, కె రోశయ్య, కె సుబ్బారావు, పి వి కృష్ణారావు పి వెంకటరెడ్డి, పి ఎల్. ఎస్ రాజు, ఎ కోటయ్య శ్రీమతి జె. ఎం. రాజమణిదేవి, శ్రీమతి కె పార్వతిదేవి, ఎస్ రామకృష్ణయ్య పి రామ బహ్మం, జూపూడి యజ్ఞనారాయణ, ఎల్ ఎస్ రాజు, పి రాజగోపాలనాయుడు బిల్లుపై పసంగించారు.

కృష్ణాజలాల ట్రిబ్యునల్ విచారణ నుండి కర్ణాటక వాకౌట్

న్యూఢిల్లీ ఆగస్టు 19 (పి టి ఐ)

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్ విచారణ నుండి కర్ణాటక రాష్ట్రం నేడు వాకౌట్ చేసినది

కర్ణాటక అడ్వొకేట్ జనరల్ శ్రీ ఆర్. ఎస్ జెరారిది లిఖితపూర్వకంగా ట్రిబ్యునల్‌కు దాఖలు చేసిన పత్రంలో కర్ణాటక రాష్ట్రానికి ట్రిబ్యునల్ నుండి సమ్మత పాదంగా న్యాయమైన నిర్ణయం లభించకపోతే ఉపసంహరించుకుంటున్నామని, ఇకముందు జరిగే విచారణలో పాల్గొనలేమని పేర్కొన్నారు

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జగన్నాథ్ నాయక్ అధ్యక్షతన గల ముగ్గురు సభ్యుల ట్రిబ్యునల్ ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రాలకు కృష్ణానదీజలాలను పంపిణీ చేస్తూ అవార్డు వెలువరించినది.

కర్ణాటక రాష్ట్రం దీనిపై కొన్ని వ్యక్తీకరణలను కోరి కొన్ని మార్పులు చేయాలని అభ్యర్థించినది. దీనిపై గత 16 రోజులుగా విచారణ సాగుతున్నది

ఖమ్మం పట్టణాభివృద్ధి ప్రణాళిక తయారీకై త్వరలో సర్వే

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం ఆగస్టు 19

టౌన్ ప్లానింగ్ శాఖ ఖమ్మం జిల్లాలో, అనకాపల్లి పట్టణాలకు యీ సంవత్సరం మాస్టర్ ప్లాన్ పథకాలు తయారు చేయడానికి గాను సర్వే జరుపుతున్నది

టౌన్ ప్లానింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ జి. వెంకటరమణారెడ్డి ఇక్కడ జరిపిన ఇంటర్వ్యూలో యీ వివరాలు చెప్పారు

కరీంనగర్, కడప జిల్లాలలో సర్వే పూర్తయినదని, విశాఖ పట్టణం, విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం, వరంగల్ పట్టణాల మాస్టర్ ప్లాన్‌లను ప్రభుత్వం మంజూరుచేసినదని. హైదరాబాద్ అభివృద్ధి పణాళికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అయన చెప్పారు

నాగార్జునసాగర్ వద్ద కాగితం మిల్లు స్థాపనకు యోచన

హైదరాబాద్ ఆగస్టు 19 (పి టి ఐ)

నాగార్జునసాగర్ వద్ద పెళ్లేటిరంగంలో రోజుకు 50 టన్నుల ఉత్పత్తి శక్తి కలిగిన కాగితం తయారీ కర్మాగారాన్ని నెలకొల్పడానికి గాను లైసెన్సు ఇచ్చే ఒక పతిపాదన పభుత్వ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు తెలియజేశారు

ఆలిండియా పరిశ్రమల నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్న నాగార్జున కర్మాగారానికి శంకుస్థాపన చేస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు

పొదుపు కోట్ల రూపాయలతో నిర్మించే ఈ కర్మాగారం 1978 వి జనవరిలో ఉత్పత్తి పారంభిస్తుంది కోటకు 12500 టన్నుల నిరకును వినియోగించుకొంటుంది

పొదుపాడు, కోదాడ, నూజివీడు సుగర్, ఆలంపురం, పాలేరులవద్ద చక్కెర ఫ్యాక్టరీలను నిర్మించాలని పభుత్వం ఆలోచిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు

తెలంగాణా అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ ఇని రామిరెడ్డి మాట్లాడుతూ కొత్త ఫ్యాక్టరీ నెయ్యి మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని చెప్పారు

నర్సింగ్ విద్యార్థుల సమ్మె

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 19

నర్సింగ్ విద్యార్థుల సమ్మె కారణంగా కింగ్ జార్జి ఆసుపత్రిలో పని దాదాపు సంక్షిప్తం అయినది

చమురు పరిశ్రమాభివృద్ధి బిల్లు పరిశీలనకు స్పీకర్ అనుమతి

న్యూఢిల్లీ ఆగస్టు 19 (పి టి ఐ)

ఈనెల 9వ తేదీనుండి నిలిచిపోయిన చమురు పరిశ్రమ అభివృద్ధి బిలు పరిశీలన కొనసాగవచ్చునని స్పీకర్ శ్రీ జి ఎస్ ఢిల్లాన్ నేడు రూలింగ్ ఇచ్చారు. పతిపక్ష సభ్యులు యీ అంశంపై లేవదీసిన అభ్యంతరాలను స్పీకర్ తోసిపుచ్చారు

పతిపక్షాలు అభ్యంతరాలను లేవదీసిన అనంతరం యీ అంశంపై పై రూలింగు. మంత్రి శ్రీ కరణ్‌సింగ్‌తోను, న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలేతోను చర్చించిన శ్రీ ఢిల్లాన్ ఇటీవలే బిల్లులను యీ సభ ఆమోదించకముందు ఆమోదించిన ధ్యేయాంశాలు ఉన్నాయన్నారు.

రాజ్యాంగంలోని 110వ ఆర్టికల్‌లో పేర్కొన్న రీతిగా ఇది 'ధనబిలు' కాదనికూడా స్పీకర్ రూలింగ్ ఇచ్చారు

ఈ కారణంచేత ఆమోదించవలసినదిగా "ఉమ్మడి బిలు" 'మిశ్రమ బిల్లు' పతిపాదించవచ్చని పభుత్వానికి ఆయన సలహా ఇచ్చారు

స్పీకర్‌ను మంత్రులు తప్పుదారి పట్టించారని సభలోనే ఈ నివేదిక తెల్పివేసే దాకా చర్చ జరగదని పలువురు పతిపక్ష సభ్యులు అన్నారు.

నర్మద పరదలలో 4 వంతెనల నుండి

సహాయ కార్యక్రమాలకు సన్నద్ధం కావాలని సైన్యానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆదేశం

భోపాల్, ఆగస్టు 19 (పి టి. ఐ)

మోసంగాబాదీవద నర్మదానది వద్ద సమాదరణంగా పెరిగిపోతున్న వ్యవస్థా సైన్యాన్ని సివిల్ అధికారులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నది మధ్యం గుండుకు అడుగుపడుతున్నట్టు పెరుగుతున్నది

పత్యేక్ష గేజుమంతన నీళ్ళలో మునిగిపోయినది

బొంబాయి-ఆగ్రా జాతీయ రహదారిపై భారీ వాహనాలు మునిగిపోయినది నేడు ఇదియం నుండి రాకపోకలు నిలిచిపోయాయి మాల్వా పాంతంలో వీధులు కూడా జారీవర్షాలు పడుతున్నాయి

ఖరోడాతలాలోని సుమారు 40 గ్రామాలు నీట మునిగాయి.

దీనితో పరదలకు గురియైన ప్రాంతాలు నుండి రెస్క్యూ టీమ్ సభ్యులు ఆదివారం నుండి పనిచేస్తున్నారు

దర్యాంగంలో అధికారులతో సహాయక చర్యలను గూర్చి అయన చర్చించారు

ఉద్యోగాలు చేసుకునే మహిళలకోసం హాస్టళ్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19

ఉద్యోగాలు చేసుకునే మహిళల కోసం హైదరాబాద్‌లో ఒకటి, విశాఖపట్టణంలో ఒకటి, హాస్టళ్లను ఏర్పాటు చేయడానికి పభుత్వం నుంచి అనుమతి ఇచ్చినది

ఈ హాస్టళ్ళలో 50మందికి తోడుగా పని సౌకర్యాలు ఉంటాయి.

సైప్రస్‌లో అమెరికా రాయబారి కాల్పులపాత

వ్యతిరేక ప్రదర్శనలు చేసిన గుంపు అదుపు తప్పిన సంఘటనలో ఒక దుండగుని చర్య

నికోసియా, ఆగస్టు 19 (రాయిటర్)

నికోసియాలో అమెరికన్ రాయబార కార్యాలయంవద్ద పదర్శనలు జరిపిన గుంపులో ఒక వ్యక్తి అమెరికా రాయబారి రోజర్ డేవిస్‌ను కాల్చివేశాడు

సెక్రటరీ అధ్యక్షుడు కైరిడెస్ నేడు ఇక్కడ ఈ విషయం పకటించినట్టు నికోసియా రేడియో తెలియజేసింది.

అమెరికన్ రాయబార కార్యాలయంవద్ద కాపలాగా ఉన్న పోలీసులు ఇతనిని, అదుపులో పెట్టలేక పోయారు

ఆయన అదుపుతప్పి దౌత్యకార్యాలయంపై దాడి జరిపారు

పెసిడెంట్ కెందెసిస్ ఒక పతికా గోష్ఠిలో మాట్లాడుతూండగా ఈ సంగతి తెలిసి పస్తావించి, అదుపులో పెట్టడానికి హామీఇచ్చారు అక్కడికి వెళ్ళారు

సైప్రస్ వ్యవహారంలో అమెరికా జోక్యం పట్ల నిరసనను తెలిపినట్టు సిరియా, ఈజిప్టు, అల్జీరియా ఈ పదర్శన నిర్వహించాయి.

అమెరికన్ రాయబార కార్యాలయంవద్ద కాపలాగా ఉన్న పోలీసులు ఇతనిని, అదుపులో పెట్టలేక పోయారు

ఆయన అదుపుతప్పి దౌత్యకార్యాలయంపై దాడి జరిపారు

పెసిడెంట్ జెరాల్డ్‌ఫోర్డ్ అమెరికన్ రాయబారి పాత్రపట్ల దిగ్భ్రాంతి చెందారనీ సైప్రస్‌లో త్వరగా శాంతి నెలకొనవలసిన అవసరాన్ని ఈ సంఘటన సూచిస్తున్నదనీ "వైట్‌హౌస్" పతికా వ్యవహారాల కార్యదర్శి పకటించారు.

రైల్వే అనుబంధ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనివ్వమని ప్రతిపక్షాల హెచ్చరిక

సిబ్బంది పునర్నియామకం గురించి రాష్ట్రపతి సలహాపై ప్రకటనకు అభ్యర్థన

న్యూఢిల్లీ ఆగస్టు 19 (పి టి ఐ)

జనతా పార్టీ రైల్వే సమ్మె సమయంలో పాల్గొనడం, విధ్వంసక కార్యకలాపాలకు పాల్పడినటువంటి రైల్వేఉద్యోగుల పునర్నియామకంపై పకటన చేయడానికి మంత్రి సిద్ధమనకపోతే ఈనెల 21వ తేదీనాడు రైల్వేల అనుబంధ బడ్జెట్‌ను పతిపాదించనివ్వమని లోక్‌సభలో పతిపక్ష సభ్యులు నేడు హెచ్చరించారు తో గలబా చెలరేగింది

ఈ రోజు పచురితమైన ఒక ఇంటర్వ్యూలో ఈ సమస్యపై శ్రీ వి.వి గిరి వెలిబుచ్చిన అభిపాయాలను పురస్కరించుకుని ఎ. సి. ఎ. సభ్యుడు శ్రీ మందలికగల పకటనకు ఒక బాయిగా తీర్మానానికి నోటీసు ఇచ్చారట అతీర్మానం సంగతి మీదనే అయన నేడు స్పీకర్‌ను అడిగినట్టుగా మంత్రి పకటన రేయాలనకోరారు ఉన్నమాటనే

హింసా చర్యలకు విధ్వంసకాండకు పాల్పడినవారినందరినీ సర్వీసుకు తొలగించాలనుకుంటూ తిరిగి పనిలో చేర్చుకోవాలని తమ అభిపాయమని శ్రీ గిరి తన ఇంటర్వ్యూలో పేర్కొన్నట్టు శ్రీ గుప్త నదిని వినిపించారు

ఈ వివరంలో రైల్వేమంత్రితో పలు పదమైన చర్చలు జరిగాయని అర్థమవుతున్నట్టు అయన చెప్పారు. మరి కొందరు నాయకులే అంతా పనిలోకి తీసుకోవలసినదంటూ ఎందుకు ఉండిపోవలసివచ్చింది అని శ్రీ గుప్త అపేక్షతో ప్రశ్నించారు

రైల్వేఅనర్ మేనేజర్లలో ఒకాయన కొందరు రేసులన్నిటి పరిశీలన పూర్తి ఇయ్యేంతవరకూ మూడునాలుగునెలలు పడుతుందనీ అనగా అన్నట్లు అయాన సలహా పకటించారు

శ్రీ అటల్ బిహారీ వాజపేయి, శ్రీ సమర్ గుహ శ్రీ మధులిమయే, శ్రీ జ్యోతిర్మయ్ బాసు శ్రీ రామానందారాత్రి, శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ సర్దూనాండే వదితర పతిపక్ష సభ్యులు పలువురు ప్రశ్నలడిగడానికి ఏకకాలంలో లేచినలబడటంతో మంత్రి పకటనచేయాలనే మాటలు తప్ప

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

మంగళవారం—ఆగస్టు 20

స్వస్తిశ్రీ దాంధమాన ఆనందనామ సంవత్సర అధిక భాద్రపద శుక్ల తదియ మధ్యాహ్నం గం. 2.08 నిముల వరకు తదుపరి చవితి ఉత్తర మధ్యాహ్నం గం. 8.01 నిముల వరకు వర్జ్యం రాత్రి గం. 10.50 నిముల నుండి గం. 12.19 నిముల వరకు.

ఉదయ మధ్యాహ్న సమయముల ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు మార్పులకూ శుభము

సాయంకాలము ఏకాంత ప్రయత్నములకూ శుభము కాదు వ్యాపారపు ఒప్పందములు, బహిరంగ సభలు శుభ ఫలితములిచ్చును

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్టాకులు షేరు యథాతథముగా నుండును మావెలు, నూనె గింజలు, పత్తి, జనపనార ధర తగ్గును.

ఆంధ్రభూమి

మంగళవారం, ఆగస్టు 20

"శాక్తేయ" మతస్థులు

దేశంలోని రాజకీయపార్టీలు ఇటీవల ఉధృతంగా రెండు కొత్త శక్తులను ఆరాధించి శాక్తేయ మతస్థులుగా విజృంభిస్తున్నారు:- అందులో ఒకటి విద్యార్థిశక్తి:- మరొకటి యువశక్తి - నిజానికి ఇవి రెండూ కొత్తశక్తులుకావు:- గాంధీజీ కాలంనుండి రాజకీయ పార్టీలన్నీ వీటిని అంతో ఇంతో ఆరాధిస్తూనే వచ్చినవి. అయితే ఇవాళ వాటిఆరాధన బ్రహ్మాండమైన జాతర స్థాయిలో కొనసాగుతున్నది:- ఇటీవలనే యువ కాంగ్రెస్ శక్తి గురించి జాతీయ పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించినవి:- యువ కాంగ్రెస్ స్పెషల్ రైలుబండి గుజరాత్‌లో ప్రయాణంచేస్తూ దారిపొడుగునా రైల్వే స్టేషన్లను కొల్లగొట్టి విలక్షణమైన ఖ్యాతినార్జించింది:- ఢిల్లీలో జరిగిన యువ కాంగ్రెస్ జాతరలో మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రసంగిస్తూ, నేటియువతరంలో అలముకొన్న అసంతృప్తినీ, వాళ్ళలో పెల్లుబుకుతున్న ఆగ్రహాన్నీ, నిర్మాణాత్మకంగా వినియోగించి అక్రమ నిల్వదార్లనూ, బ్లాక్ మార్కెట్ వర్తకులనూ పట్టుకోవడానికి వినియోగించాలన్నారు:- రాజకీయ పార్టీలన్నింటికీ ఈ మధ్య ఒక కొత్త అవగాహన వచ్చింది:- యువశక్తి, విద్యార్థి శక్తి అజేయమైనవని అకస్మాత్తుగా తెలుసుకున్నాయి. వాటిని రకరకాలుగా వినియోగించవచ్చు:- ఏకంగా నవ భారతాన్ని నిర్మించాలా? ఆ మాట యువతరం చెవిలో ఊదేస్తే చాలు. క్షణంలో వాళ్లు నిర్మించి పారేస్తారు:- బ్లాక్ మార్కెటీర్ల అక్రమ నిల్వదార్ల ఆచూకీ కావాలా? యువతరానికి, విద్యార్థి వర్గానికి కనుసైగచేస్తే చాలు, వాళ్లు తక్షణం రంగంలోకి దూకి సంఘ విద్రోహులను అమాంతం పట్టేసుకుంటారు:- ఏదైనా ఒక రాజకీయ పార్టీ తన వాదనా బలాన్ని నిరూపించాలా? వేలాది యువతీ యువకులను సలుమూలల నుండి రప్పించి ఒక ప్రదర్శనను ఏర్పాటు చేస్తే చాలును:- వాళ్ళు దిక్కులు పిక్కటిల్లేటట్లు "ఫలానాది నశించాలి" "ఫలానాది వర్ధిల్లాలి" అంటూ నినదిస్తారు:- దెబ్బతో ఆ రాజకీయ పార్టీ వాదన నెగ్గినట్టే లెక్క:- యువ సంఘాలలోనూ, విద్యార్థి వర్గాలలోనూ రెండు విభాగాలున్నాయని రాజకీయ పార్టీలంటాయి:- వాటిని ప్రగతి నిరోధకులు ప్రగతి కాముకులు అంటూ విభజించారు:- ఒక పార్టీ యువవిభాగం రెండవపార్టీ విభాగానికి పచ్చి ప్రగతి నిరోధకంగా కనబడుతుంది:- యువతరాన్ని గుప్పెట్లో పెటుకోవడానికి రాజకీయ పార్టీలన్నీ రసవత్తరంగా సంఘర్షిస్తున్నాయి:- ఢిల్లీలో ఇటీవల యువ కాంగ్రెస్ విన్యాసం జరిగిన వెనువెంటనే ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరిగాయి:- ఇటుపక్క జనసంఘం వారి అఖిల భారత విద్యార్థి పరిషత్:- అటు పక్క కాంగ్రెసు వారి జాతీయ విద్యార్థి యూనియన్. రెండింటి మధ్య ఘోర సంగ్రామం చెలరేగింది:- ఉభయులూ ధారాపాతంగా డబ్బు గుమ్మరించారు:- యూనివర్సిటీ కాలేజీల గోడలన్నింటిని రంగు రంగులపోస్టర్లతో కప్పివేసారు:- వందల సంఖ్యలో బస్సులు, కార్లు, టాక్సీలు అద్దెకు తీసుకున్నారు:— నిష్పాక్షికులయిన అభిజ్ఞులు ఈ ఎన్నికలకు జనసంఘమూ కాంగ్రెసూ కలసి అధమపక్షం 5 లక్షల రూపాయలు నైనా ఖర్చుపెట్టి ఉంటాయన్నారు:- అంతిమ ఫలితం కాంగ్రెసుకు చుక్కెదురయింది:- ఎన్నిక జరిగిన నాలుగు కార్యవర్గ స్థానాలూ జనసంఘం వారి విద్యార్థి పరిషత్ గెలుచుకుంది:- కాంగ్రెసు ఓడినందుకు సంతోషమూ బాధా అనేవి వాళ్ల వాళ్ల రాజకీయాభిరుచిని బట్టి ఉంటాయి:-

అయితే దూరదృష్టితో లోతుగా ఆలోచించగల నిష్పాక్షికులు రెండు పార్టీల ప్రవర్తననూ ఖండించి తీరుతారు:— తరుణ వయస్కులైన విద్యార్థిని విద్యార్థుల మనస్సులను మలినం చేసి వాళ్లను లోబర్చుకోవడానికి రెండు పార్టీలూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం దేశ దురదృష్టం:- ఎవరు గెలిచారనేది అనవసరం:- సభ్యతా నీతి నిజాయితీలూ ఓడిపోయాయనేది నిస్సందేహం:- రెండు పార్టీలూ కలసి విద్యార్థి లోకానికి తిరనిహాని కలిగించాయి:- ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ ఎన్నిక ఒక దృష్టాంతం మాత్రమే:- దేశంలో ప్రతిచోటా ప్రతి యూనివర్సిటీలోనూ ఇదే పరిస్థితి.- విద్యార్థి యూనియన్ ఎన్నికలనేవి తరుణ వయస్కుల ఉత్తమ ప్రేరణలకు దోహదం కలిగించడానికి బదులు వారిలోని అవాంఛనీయ ప్రవృత్తులకు ఉద్దీపన కలిగిస్తున్నవి.- యూనియన్ ఎన్నికలనే సరికి విపరీతమైన మధనం జరిగి అమృతానికి బదులు హాలాహలం ఉద్భవిస్తున్నది:- విద్యార్థి యూనియన్లు అన్నిరకాల దుర్వర్తనలకు పాల్పడి రాజకీయ పార్టీల సహాయానికి ధనానికీ ప్రాకులాడవలసిన దుర్గతి వచ్చింది:- ఉదార భావాలకు బదులు సంకుచితమైన నినాదాలు వల్లించే దుస్థితికి విద్యార్థులు దిగజారిపోయారు:- యువతరంలో సహజంగా ఉండవలసిన ఆదర్శాభినివేశం విశాలదృక్పథం విచ్ఛిన్నమై వాళ్ల సుందర స్వప్నాలు భగ్నమై, వాళ్ల లేతమనస్సులు ఆవేశకావేశాలకూ, సంకుచిత భావాలకూ లొంగిపోతున్నాయి:- నీతి బాహ్య రాజకీయనాయకుల అడుగు జాడలలో యువతరం నడుస్తున్నది:- ఫలితం ప్రమాణశిక్షణారాహిత్యం:- నీచ మానవత్వ విలువలపట్ల తృణీకార భావం:- విద్యా ప్రమాణాల దిగజారుడు.. ఈవిధంగా అనేకానేక ప్రలోభాలకు బానిసలుగా తయారవుతున్న యువలోకం ప్రగతి దృక్పథాన్ని పదార్థించి సాంఘిక విప్లవం కోసం కృషి చేయడం అసాధ్యం — వాళ్ల అధునాతనత్వం వాళ్లదుస్తులలో తప్ప ఇంకెందులోనూ లేదు:- పురోగమనానికి బదులు తిరోగమన వాదాన్ని చేపట్టి కులతత్వాన్ని ప్రాంతీయ సంకుచితత్వాన్ని ఆరాధించి ఇంకా ఇంకా దిగజారిపోతున్నారు:- ఇటీవలి కాలంలో విద్యార్థులు ఒక శక్తిగా ఓం ప్రథమం పాల్గొన్న ఉద్యమం తెలంగాణా ఉద్యమం:- ఒక రకంగా దేశానికి వాళ్ళేదారి చూపించారు:- ఆ తరువాత ప్రత్యేకాంధ్రోద్యమం వచ్చింది:- రెండు ఉద్యమాల ఫలితంగా విద్యార్థిలోకం ఎంత దారుణంగా నష్టపడిందో, భవిత వ్యాన్నే ఎంతగా గాయపర్చుకున్నదో అనంతర చరిత్ర స్పష్టంగా రుజువు చేసింది:- స్వార్థ రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా ఇరుక్కున్న విద్యార్థులు విద్యారంగానికే తిరనిహాని కలిగించారు:- విద్యపట్ల అరుచి పెంచుకొని విద్యా ప్రమాణాలకూ నైతిక విలువలనూ తారుమారు చేసారు:- వాటి దుష్ఫలితాలు ముందు ముందు ఇంకా ప్రస్ఫుటంగా తెలుసాయి:—

నీతి బాహ్య రాజకీయ పార్టీల స్వార్థ ప్రవర్తనవల్ల జాతి, యువతరం, విద్యార్థి వర్గం అనేక రకాలుగా పతనమవుతున్నాయి.- ఉన్నత ధ్యేయాల నలవర్చుకొని సాంఘిక విప్లవాన్ని సాధించడానికి బదులు తాము కొడిగట్టి పోతున్నారు:- మొత్తం విద్యా వ్యవస్థను కూలద్రోస్తున్నారు:- వాళ్ల లో అసహనం ఎక్కువై సంకుచితత్వం పెచ్చుమీరి రేపటి వికృత సంఘానికి ఇవాళే పునాదులు వేస్తున్నారు:- నీతి బాహ్య రాజకీయ నాయకులు ఆర్థిక సాంఘిక రాజకీయ రంగాలన్నింటినీ పూర్తిగా కలుషితం చేసి జాతీయ జీవనపు మూలవేళ్లను విషపూరితం కావించి అంతటితో సంతృప్తిపడక యువతరం మీద పడి వాళ్ల భవితవ్యాన్ని చిందరవందర జేస్తున్నారు:- ఈ దుష్ట పరిణామం ఇలాగే కొనసాగితే పరిస్థితులు చివరకు సాంఘిక రాజకీయ అరాచకానికి దారి తీస్తాయి:-

నూతన జమాబందీ విధానం నెలాఖరులోగా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పిటిఐ)

జమాబందీ పరిశీలనకు సంబంధించి సమగ్రమైన నూతన విధానానికి దోహదపడే వివిధ అంశాలను ఈ నెలాఖరులోగా తుదిరూపం కల్పించడానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ చురుకుగా పని సాగిస్తున్నది

వాణిజ్య మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశంలో నేడు పై విషయాన్ని సూచనగా తెలియచేశారు సమావేశంలో బలహీన వర్గాలకు బదులు సంపన్న, వస్తువుల ఎగుమతుల స్థాయిని తాపాడుకోవడం అనే ద్వివిధ ప్రయోజనాల దృష్ట్యా నూతన విధానాన్ని సత్వరంగా పకటించాలని పలువురు సభ్యులు కోరారు

సమావేశానికి అధ్యక్షత వహించిన వాణిజ్యశాఖ మంత్రి ప్రొఫెసర్ డి పి నరోత్తమ్ వాయ నూతనవిధానం పకటనకు గడువుగా ఒక తేదీని స్పష్టంగా పేర్కొనలేదు నూతన విధానాన్ని రూపొందించడంలో పరస్పర విరుద్ధమైన అంశాలను పరిష్కరించి, నెలాఖరులోగా తుదిరూపు ఇవ్వడానికి మంత్రిత్వశాఖ సాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు సభ్యులకు దృఢ విశ్వాసం ఏర్పడింది.

రబ్బరు, రబ్బరు ఉత్పత్తుల ఎగుమతికి సంబంధించిన విధానం కార్యక్రమంగురించి కూడా సమావేశంలో చర్చ జరిపారు రబ్బరు ఎగుమతులు గత సంవత్సరపు స్థాయికన్న తగ్గకుండా శీఘ్ర వసూలాలని ఒక సభ్యుడు సూచించారు భారీ ఎత్తున రబ్బరు ఎగుమతి చేయాలనే ఉద్దేశంతో గత సంవత్సరం స్థాయి నిర్ణయం కాలేదనీ అదనంగా నెలకొల్పిన ఉత్పాదక శక్తి కింద ఉత్పత్తి ప్రారంభం కానందున మిగులు కొంత ఏర్పడిందని వివరించారు దిగు, ఇతర రబ్బరు వస్తువుల ఉత్పత్తికి కొన్ని కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు చేశారు ఆ ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించినపుడు మిగులు రబ్బరును పూర్తిగా వినియోగించుకుంటాయని కూడా చెప్పారు.

హైద్రాబాద్ చిత్రకారుల ప్రతిభకు ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 19

సాహితీ సాంస్కృతిక సంస్థ చైతన్య భారతి ఆధ్వర్యాన ఎలూరు రోడులోని సోనోవిజన్ హాలులో ఐదుగురు ప్రముఖ చిత్రకారుల 80 చిత్రాల ప్రదర్శనకు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి ఆర్. విఠల్ రావు ప్రారంభోత్సవంచేశారు మామూలుగా జరిగే చిత్రకళా ప్రదర్శనల్లాగాక ఈ ప్రదర్శన కొత్తతరహాలో జరిగింది

హైదరాబాదుకు చెందిన చిత్రకారులు శ్రీయుతులు పి ఆర్. రాజు, పైడా నాన్ సూరి, డి భాస్కరరావు, జి బాలు కె ఎస్ రడి అయిదుగురూ ఒకే అంశం తీసుకుని ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చిత్రించారు. మనదేశంలో వివిధరంగాలలో పరిస్థితులను గురించి చిత్రకారులు తమ భావాలను ప్రతిభావంతంగా వ్యక్తంచేసారు

చైతన్యభారతి అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్ల సుబ్బరామయ్య చిత్రకారులను సభికులను పరిచయంచేశారు ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

ఆల్ ఇండియా రేడియో మాజీ డిప్యూటీ డైరక్టర్ జనరల్ శ్రీ ఎస్.ఎన్. మూర్తి 'కళ' అరవ సంపుటిని ఆవిష్కరించారు తెలుగులో చిత్రకళపై పత్రికలే లేనిపరిస్థితుల్లో కళవంటి పత్రికను ఏటేటా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు కళ పత్రికా కర్తలైన భారత కళాపరిషత్‌ను అభినందించారు

కళ పత్రికాకర్తలు తరపున భారత కళాపరిషత్ ఉపాధ్యక్షులు హైదరాబాద్‌లోని తక్షశిల పెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె వీరమణి "కళ"కు వచ్చిన వారసంప్రదాయపరంపరకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్నిక ఇబ్బందులున్నా "కళ"ను సక్రమంగా వెలువరిస్తూ ఉండగలమని హామీ ఇచ్చారు.

చైతన్యభారతి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఆర్ ఎస్ ప్రకాశరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

సమైక్యంగా ఉండమని బీహార్ నాయకులకు యాదవ్ సలహా

పాట్నా, ఆగస్టు 19 (పి టి. ఐ.)

బీహార్‌లో రాజకీయ పరిస్థితులను గురించి చర్చిస్తే తిరిగి ఢిల్లీగానే అధిష్ఠాన వర్గానికి నివేదిస్తానని ఎ ఐ సి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ దేవ్‌దత్ యాదవ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాటాడుతూ అన్నారు

నాయకత్వంలో మార్పును కోరుతున్న విషయం తమకు తెలుసుననీ, ఇతరాష్ట్రంలో వరదల పరిస్థితి కారణం విద్యార్థుల ఉద్యమం మొదలైన సమస్యలద్వారా సమస్యలు ఉంటూనేఉంటుందనికూడా ఆయన అన్నారు.

రాష్ట్రపతిఎన్నికలోవోటు చేసిన సి.పి.ఐ. సభ్యుడు

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణించరని ప్రకటన

బొంబాయి, ఆగస్టు 19 (పిటిఐ)

భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన మహారాష్ట్ర విధాన సభ సభ్యుడు శ్రీ పి కాడు రాష్ట్రపతి ఎన్నికలో వోటు చెయ్యడంవల్ల ఆయన పార్టీ క్రమశిక్షణను తీవ్రంగా ఉల్లంఘించినట్లు పరిగణించడం లేదని పార్టీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి కె సంధ్ భగవత్ విన్న విలేకరులతో అన్నారు

రాష్ట్రపతి ఎన్నిక వోటింగ్‌లో పాల్గొనరాదని వారి తీసుకున్న నిర్ణయం దృష్ట్యా శ్రీ కాడు మధ్యప్రదేశ్ పార్టీ ఎ దెబరి అభ్యర్థిగా పక్షానికి వ్యతిరేకంగా శ్రీ భగవత్ పైవిధంగా చెప్పారు

రాష్ట్రపతి ఎన్నిక వోటింగ్‌లో పాల్గొన్న శ్రీ కాడు తాను భారీ బ్యాలట్ పత్రాన్ని పెరులో వేసివచ్చినట్టు విలేకరులతో చెప్పారు.

శ్రీ కాడు భారీ బ్యాలట్ పత్రాన్ని వేసినట్టు చెబుతున్నారు కాబట్టి వోటింగ్‌లో పాల్గొనరాదన్న పార్టీ నిర్ణయానికి వ్యతిరేకమైన ఆ చర్య ద్వారా ఆయన క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు కాదనీ, ఆ సభ్యునిపై చర్య తీసుకోవడానికి పార్టీ ప్రయత్నిస్తున్నదని శ్రీ భగవత్ చెప్పారు.

బీహార్ ఉద్యమం శాంతి భద్రతల సమస్యకాదు

ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో రైల్వే మంత్రి మిశ్రా ప్రకటన

పాట్నా, ఆగస్టు 19 (పిటిఐ)

బీహార్‌లో విద్యార్థులు జరుపుతున్న ఆందోళనను శాంతి భద్రతల సమస్యగా పరిగణించడం తప్పు అని రైల్వే మంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా నిన్న ఇక్కడి పి సి సి. సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

శాంతియుతంగా ప్రదర్శనలు జరిపే విద్యార్థులపై యువజనులపై పోలీసు శాల్పులు తాను బాధ వ్యతిరేకమని శ్రీ మిశ్రా అన్నారు.

అరిత, సామాజిక పరిస్థితులు విద్యార్థుల ఆందోళనకు మూలకారణమని రెబుతూ యువజనులను విద్యార్థులను "అవాంఛనీయ శక్తులు" పరిగణించకుండా వారిని సన్నిహితం చేసుకోవాలని కాంగ్రెస్‌వాదులకు శ్రీ మిశ్రా సూచించారు

నిర్బంధ డిపాజిట్లు పథకం అమలుకు బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పిటిఐ)

కార్మికుల అదనపు జీతభత్యాల నిర్బంధ డిపాజిట్ పథకం అమలుకు ఉద్దేశించిన బిలును లోక్‌సభలో నేడు ప్రవేశపెట్టారు

ఈ బిలు రాజ్యాంగ రీత్యా చెల్లుబాటు కాదని ఇది రాష్ట్రాల అధికారాల పరిధిలోకి చొచ్చుకు పోతున్నదని అంతకు ముందు పతిపక్ష సభ్యులు అభ్యంతరాలు లేవనెత్తారు అటార్నీ జనరల్‌ను సభకు పిలిపించి అభిప్రాయం తెలుసుకోవాలని బిల్లు పతిపాదనకు ముందు రెండు గంటలకు పైగా జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

అటార్నీ జనరల్‌ను సభకు పిలిపించాలనే శ్రీ వాజ్‌పేయి ప్రతిపాదనకు అనుకూలంగా 84 పతికూలంగా 108 వోటు రాగా వీగిపోయినది

ఆరోగ్య మంత్రి శ్రీ చవాన్ బిలు పతిపాదించడానికి అనుమతికోసం 116, వోట్లు పతికూలంగా 40 వోట్లు వచ్చాయి

న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే బిల్లును సమర్థిస్తూ ఇది రాష్ట్రాల అధికారాల పరిధిలోకి చొచ్చుకు పోవడం లేదన్నారు

అదాయంపన్ను చెల్లించే వర్గాలనిర్బంధ డిపాజిట్ పథకం అమలుకు ఉద్దేశించిన బిలును కూడా శ్రీ చవాన్ సభలో ప్రవేశపెట్టారు

ఆర్థికవ్యవస్థ స్థానే యీ బిలులను ప్రవేశపెట్టారు

ఖైదీలకు స్టేట్ బ్యాంక్ రుణాల ప్రదానం

రాయ్‌పూర్, ఆగస్టు 19 (పిటిఐ)

మధ్య ప్రదేశ్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కొందరు ఖైదీలకు రుణాలు ఇస్తున్నారు. నవజీవన శిబిర్ అనే పేరుతో ఒకకొత్త పథకాన్ని పారంభిస్తూ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నేడు పత్రికల వారికి చెప్పారు ఈ బ్యాంకు రుణాని, ఖైదీలు సబ్బులు అగర్‌బత్తీలు, తువ్వాలులు ఉత్పత్తి చేయడానికి వినియోగిస్తారు

ఉద్యోగ సాధక కేంద్రాల ద్వారా శిక్షణ భర్తీకై లక్ష్మణదాసు విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19

హ్యాక్టరీలలో ఉద్యోగాలకు ఖాళీలు ఏర్పడినపుడు విధిగా తలియ పరచడానికి ఉద్దేశించిన చట్టాన్ని అచ్చితంగా అమలు జరపవలసిందిగా రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ నేడిక్కడ వివిధ సంస్థల నియామక అధికారులను కోరారు

మనరాష్ట్రంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సిబ్బంది వ్యవహారాల అధికారుల పర్సనల్ ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా కోరారు.

ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు పరిమితంగా ఉంటాయి కాబట్టి ప్రభుత్వ, ప్రయివేట్, స్థానిక సంస్థలు తమకు కావలసిన సిబ్బందిని ఎంప్లాయిమెంట్ కేంద్రాల ద్వారా భర్తీ చేసుకోవాలని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వం, క్వాసి గవర్నమెంట్, ప్రయివేట్ సంస్థలు 1971-72 1972-73 సంవత్సరాలలో తమకు కావలసిన సిబ్బంది కోసం ఎంప్లాయిమెంట్ కేంద్రాలకు వ్రాసిన సంప్రదింపులు చాలా స్వల్పంగా ఉన్నాయి. 1973-74 సంవత్సరంలో ఈసంఖ్య మరింత తగ్గిపోయింది అందే కేవలం 991 ఉద్యోగాలకు కావలసిన సిబ్బంది కోసం మాత్రమే ఉద్యోగ సాధక కేంద్రాలకు వ్రాసారని కార్మిక మంత్రి వివరించారు,

నెలకు ఐదు వందల రూపాయలకు మించని జీతంగల ఉద్యోగాలను ఎంప్లాయిమెంట్ కేంద్రాల ద్వారా భర్తీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సక్రమంగా అమలు జరపకపోవడం పట్ల శ్రీ లక్ష్మణదాస్ నిరసన వ్యక్తం చేసారు ఉద్యోగ వివరాలు తెలుపవలసిందిగా ఎంప్లాయిమెంట్ డైరక్టరేట్ కార్యాలయం వారు కొన్ని సంస్థలను కోరినప్పుడు ఆ సంస్థల నుండ సంతృప్తికరమైన సమాధానం రాలేదని ఆయన చెప్పారు

నిబంధనల్ని పాటించనందుకు ఆయా సంస్థలపై పాసిక్యూషన్ కేసులు పెట్టవలసివస్తే అది అందరికీ కొంత ఇబ్బందికరంగానే ఉంటుందని ఆయన అన్నారు

విశ్వవిద్యాలయ బిల్లు

1వ పేజీ తరువాయి

కౌన్సిల్‌కు వదలివేసున్నామన్నారు

వైస్ చాన్సలర్‌కు నియంతృత్వాధికారాలు ఇచ్చారనే ఆరోపణను ఆయన ఖండించారు. వైస్‌చాన్సలర్ ఉత్తర్వులపై అసంతృప్తి చెందిన విద్యార్థి ఎగిక్యూటివ్ కౌన్సిల్‌కు అప్పీలు చేయవచ్చు ఎగిక్యూటివ్ కౌన్సిల్ తీర్పు కూడా సంతృప్తిని ఇవ్వకపోతే డబ్బునలను నియమించవలసిందని కోరవచ్చు అని ఆయన చెప్పారు

బిలులో ఎనిమిది, తొమ్మిది నిబంధనల్ని తొలగించవలసిందని కోరుతూ శ్రీ రాగనారాయణ ఒక సవరణ పతిపాదించారు

రాష్ట్రపతికిగాని, గవర్నరుకుగాని విశ్వవిద్యాలయాన్ని నడపడానికి సంబంధించిన అధికారాలేవీ ఉండరాదని ఆయన అన్నారు ఈ సవరణను శ్రీ యూపీ ఉపసంఘం బలపరిచారు ఐతే రేపు-16 వోట్ల తేడాతో సవరణ వీగిపోయింది

అధ్యాపకేతర సిబ్బంది నియామకం నియమాలలో షెడ్యూలు కులాల వారికి ఇచ్చినహామీలను పాటిస్తామని ప్రొఫెసర్ హాసన్ రిపబ్లిక్ సభ్యుడు శ్రీ ఎన్ హనుమంతయ్య చెప్పారు. అధ్యాపక ఉద్యోగాలను షెడ్యూలు కులాల వారికి రిజర్వు చేయాలనే సూచనను మంత్రి ఆయన తోసిపుచ్చారు

హోమ్ మంత్రిత్వశాఖ సర్క్యులర్ పకారం సాంకేతిక, వైజ్ఞానిక సంబంధమైన ఉద్యోగాలకు అటువంటి రిజర్వేషన్ ఉండదని ఆయన స్పష్టం చేసారు.

ధరల పెరుగుదలపట్ల ఉస్మాన్‌గంజ్ వర్తకుల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

ఉస్మాన్‌గంజ్ వ్యాపార, కిరాణా వర్తక సంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ సంఘాధ్యక్షులు శ్రీ మాచెర్ల పీరయ్యగారి అధ్యక్షతన జరిగింది

నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదల వల్ల ఉత్పన్నమయిన సమస్యలు వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సుదీర్ఘంగా చర్చించారు. మార్కెటింగ్ ఎన్నికల విషయంకూడా చర్చించారు

కేంద్రసంఘం అధ్యక్షులు శ్రీ టి. జగన్నాథం, పధానకార్యదర్శి శ్రీ ఎన్. జగన్నాథం చర్చకు సమాధానమిస్తూ భవిష్యత్ కార్యాచరణగురించి సలహాలు ఇచ్చారు

సంఘం కోశాధిపతి శ్రీ పి శ్రీరాములు నివేదిక సమర్పించారు సంయుక్త కార్యదర్శి శ్రీ రాజేంద్ర ప్రసాద్ వందన సమర్పణ చేసారు

మహబూబ్‌నగర్ విద్యుచ్ఛక్తి సిబ్బంది నిరాహార దీక్షలు

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, ఆగస్టు 19

విద్యుచ్ఛక్తి సిబ్బంది కోర్కెల పత్వర పరిష్కారాన్ని కోరుతూ వనపర్తి, మహబూబ్‌నగర్ డివిజనల్ కార్యాలయాలు ఎదుట రేపటి నుండి నిరాహారదీక్షలు ప్రారంభించడానికి విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం మహబూబ్‌నగర్ శాఖ నిశ్చయించింది. 24వ తేదీ తర్వాత ఒక రోజు లాంఛనంగా సమ్మె జరుగుతుందని కూడా సంఘం కార్యదర్శి శ్రీ విశ్వనాథం ప్రకటించారు.

ప్రతిపక్షాల హెచ్చరిక

1వ పేజీ తరువాయి

వారింకా ఏం మాట్లాడుతున్నారో వినలేదు. ఒక దశలో శ్రీ గుప్త కోపావేశంతో ప్రకటన చేయకపోతే శ్రీ మిశ్రాను అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టనివ్వం అని గర్జించారు

శ్రీ దినేష్ భట్టాచార్య: మీరు స్పీకర్ ఈవిషయంపై దర్శకు అనుమతిస్తే తప్పక సజావుగా కార్యక్రమాలను సాగనివ్వం.

స్పీకర్ శ్రీ జి యస్. ధిల్లాన్ సభ్యులను పదే పదే శాంతింపమని కోరారు కూర్చోవలసిందిగా అరిచారు. కానీ ప్రయోజనం లేకపోయింది. ఈ గలభా ఎంతసేపు ఇలా సాగుతుంది, అని ఆశ్చర్యం వ్యక్తపరచారు. ఇది చాలా దురదృష్టకరమని వాపోయారు

శ్రీ జ్యోతిర్మయిబాసు, కోర్కెలేసుకుని మేము నోట కుట్టేసుకుంటాము. మరి మంత్రిని ప్రకటన చేయమనండి అని అన్నారు

రాష్ట్రపతి ఏదో అన్నారని దాని మీద వాయిదా తీర్మానం ఎలా తీసుకువస్తారో నాకు అర్థం కావడంలేదు అని స్పీకర్ అన్నారు మీకు అయితే ఆ విషయంలో పభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయమని సభ్యులు కోరవచ్చునని స్పీకర్ అన్నారు.

"మంచి రాష్ట్రపతి"

"ఆయన చాలా మంచి రాష్ట్రపతి, పభుత్వానికి ఒక సలహా ఇచ్చారు మరి పభుత్వం ఏమనుకుంటున్నదని మీరు అడగవచ్చు" అని స్పీకర్ అన్నారు

పదవీ విరమణ చేసున్న రాష్ట్రపతి పేరు సంపాదించుకోవడంకోసం ఏదో పకటన చేశారని స్పీకర్ అనడం సబబుకాదని శ్రీ గుప్త అన్నారు దానిపై స్పీకర్తు, ఇతర కాంగ్రెసు సభ్యులకు చాలా కోపం వచ్చింది

"నేను అట్లా అనలేదు నేను అనంది అన్నానని ఆరోపించకండి ఆయన మంచి రాష్ట్రపతి అని, పభుత్వానికి ఏదోసలహా ఇచ్చారని మాత్రమే నేను అన్నాను" అని స్పీకర్ స్పష్టం చేశారు

శ్రీ గుప్త సమాధానమిస్తూ "మంత్రులు రాష్ట్రపతివద్దకు వెళినప్పుడు ఎంతప్పిలా సరేనని వాగానంచేసి వస్తారు బయటికివచ్చి ఏమీ చేయకు' అని అన్నారు

రాష్ట్రపతి పభుత్వానికి సలహాఇచ్చారు దాన్ని అమలు పరుస్తానని మంత్రి హామీ ఇచ్చారని కూడా చెప్పారు

అమలుపరచకపోతే రాష్ట్రపతిని అవమానించినట్టవుతుంది అని శ్రీ వాజ్‌పేయి అన్నారు

శ్రీధిల్లాన్ సభ్యులను కూర్చోవలసిందిగా పదేపదే కోరారు పభుత్వాన్ని ఒక పకటన చేయవలసినదిగా కోరతాను అని ఆయన అన్నారు కాని గోంలో సరిగా వినపడలేదు

రాష్ట్రపతి సలహా అమలుపరుస్తామని హామీ

రాష్ట్రపతి గారి ఇచ్చిన సలహాను పభుత్వం గౌరవించి అమలు చేయాలని రాజ్యసభలో కూడా పలువురు సభ్యులు కోరారు

సాధ్యమైనంత త్వరలో ఈ సలహాను పాటించ గలమని రెల్వేల ఉప మంత్రి శ్రీ మహమ్మద్ వసీఉల్లాఖాన్ హామీ ఇచ్చారు.

1976లోగా కర్నాటక మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పిటిఐ)

మహారాష్ట్ర—కర్నాటక సరిహద్దు వివాదానికి పరిష్కారం 1976 పార్లమెంట్ ఎన్నికలకు ముందే కనుగొనగలమని దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోక్‌సభలో చెప్పారు

తుది నిర్ణయం గెలోనడంలో అన్ని వర్గాల ప్రజల కోరికలను పూర్తిగా తీర్చడం సాధ్యంకాదని సభ్యులు గమనించాలని శ్రీ దీక్షిత్ అన్నారు ఒక రాష్ట్రపు పాంతాలను మరోరాష్ట్రానికి ఎంతగా బదిలీచేసినా భాషా పయుక్త అల్పసంఖ్యాక విరోధ సమస్య ఉంటూనేఉంటుంద

సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి

డిసెంబర్ నెలలో జరపడానికి సన్నాహాలు

హైదరాబాద్ ఆగస్టు 19

శ్రీ సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ఉత్సవాలు డిసెంబర్ 14 15 తేదీలలో జరుగుతాయి

విజ్ఞాన వర్ధనీ పరిషత్ అధ్వర్యంలో ఈ సభలు జరుపడానికి ఏర్పడిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ కొండా మాధవరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించినారు శ్రీ సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ఉత్సవాలు వైభవంగా జరుపాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది.

ఈ సందర్భంలో ఒక 'సావనీర్' ప్రచురించాలనీ శ్రీ ప్రతాపరెడ్డి అముద్రిత రచనలను గంధర్వపాలో తేవాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ బృహత్కార్యక్రమాల నిర్వహణకు కావలసిన నిధుల సేకరణకు మాజీమంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షులుగా శ్రీ గోలి ఈశ్వరయ్య గుప్త కన్వీనర్‌గా పదిమంది సభ్యులతో ఒక ఆర్థిక ఉపసంఘం ఏర్పడింది

"సావనీర్" నిర్వహణకు ప్రొఫెసర్ సి నారాయణరెడ్డి అధ్యక్షులుగా డాక్టర్ ముకుందాల రామారెడ్డి కన్వీనర్‌గా ఒక పరిపాలక సంఘాన్ని ఏర్పాటుచేసినారు

ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా జస్టిస్ కొండామాధవరెడ్డి. కార్యదర్శిగా శ్రీ ఇందూరి ప్రభాకరరావు, కోశాధికారిగా శ్రీ గోలి ఈశ్వరయ్యగుప్త వ్యవహరిస్తారు.

కిరోసిన్ సరఫరా పెంచాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, ఆగస్టు 19

కిరసనాయిలు సక్రమంగా సరఫరా అయ్యేట్టు చూడాలని సీతాఫలమండి పౌరులు జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈ పౌరులోని చిలర దుకాణాల్లో కోటాను పెంచి ఈ పౌరులు ప్రజల ఇబ్బందులను తొలగించాలని సీతాఫలమండి సంక్షేమ సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. కేశవరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ఉబ్బసమునకు మూలిక

రాజస్థాన్‌కు చెందిన పసుల రాజకీయ మరియు సాంఘిక నాయకుడు కీ॥శే॥ శ్రీ శంభునాథ్ మనుమడు శ్రీ కేశవ్ మోహన్ లాల్‌చే ఉబ్బసాన్ని నివారించే మూలికలు (పేదవారికి) పంచబడుచున్నవి ఈ మూలిక శ్రీ శంభునాథ్‌కు ఒక సన్యాసిచే ఇవ్వబడినది. మరియు 40 సంవత్సరాలకు పైగా ఉచితంగా విరిచే ప్రచిపెట్టబడుచున్నది నిస్వార్థపూరితమగు విరిసేవకు ప్రభుత్వం పెన్షనుకూడా మంజూరుచేసినది కాని వీరు తన బాధ్యతను తన మనుమనికి అప్పగించి దివంగతులైనారు. ఇప్పుడు వీరి మనుమడు ఈ కార్యాన్ని అలాగే కొనసాగిస్తూ ఈ పుణ్యకార్యానికి దయార్హులగు దనవంతులందరూ సహాయము చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. దీర్ఘకాల వ్యాధి గస్తులతో సహా ఉబ్బసంతో బాధపడే వెక్కుమంది ఈ మూలికను మూడు పర్యాయములు పుచ్చుకొని నివారణను పొందారు వ్యాధిగస్తులు ఈ మూలికకై ఇంగ్లీషులో దిగువ చిరునామాకు వ్రాయండి

శ్రీ కేశవ మోహన్‌లాల్
పి. బి నెం. 11468, కలకత్తా-6

ఇంత మంచి అవకాశాన్ని మీరెప్పుడూ పొంది వుండరు!

వైశ్య బ్యాంక్

ఇంతకు ముందెన్నడూ యివ్వనంతటి అధిక రేట్లు వడ్డీలను ఇప్పుడు ఇస్తోంది.

డిపాజిట్ గడువులు		సాలు % వడ్డీ రేటు
15 రోజుల నుండి 45 రోజుల వరకు	...	3.0
46 రోజుల నుండి 90 రోజులు వరకు	...	3.5
91 రోజులు, ఆపైబడి కాని 6 మాసాల లోపు	...	5.5
6 మాసాలు, ఆపైబడి కాని 9 మాసాల లోపు	...	6.0
9 మాసాలు, ఆపైబడి కాని ఒక సంవత్సరము లోపు	...	7.0
సంవత్సరం, ఆపైబడి కాని 2 సంవత్సరాల లోపు	...	8.0
2 సంవత్సరాలు ఆపైబడి కాని 5 సంవత్సరాల వరకు అలోపు డిపాజిట్లకు	...	9.0
5 సంవత్సరాలకు పైబడిన డిపాజిట్లకు	...	10.0

పై రేట్లన్ని 23-7-1974వ తేది నుండి అమలులోకి వచ్చాయి ప్రస్తుతం వున్న డిపాజిట్లపైన గూడా పరిమితి తీరని కాలానికి 23-7-74 తేది నుండి పై వడ్డీ రేట్లు చెల్లించబడును.

మా వద్ద 17% పైగా వడ్డీ లభించేటట్లుగా ప్రత్యేక పథకం కూడా గలదు.

వివరాలకు మా 70 బ్రాంచీలలో ఎక్కడైనా సంప్రదించవచ్చును.

ది వైశ్య బ్యాంక్ లి.
స్థాపితం: 1930
జి. ఓ. ఎవెన్యూ రోడ్, బెంగళూరు-2
యం.ఆర్. అయ్య, చెర్మన్

